తీవగా నిను వలచి పూవునైయున్నాను
తావిదూతిక పంపి దారికెదురున్నాను
ఇకనైన రావా నాకేసి చూడవా

౧. తోపులోపల దాగి తోటమాలిని దాటి
చిగురాకు నీడలో చేరి నిలుచున్నాను
ఈ దారి రావా నీదానసెఱుగవా

౨. సుమతారములు రాలి హిమనీరములుచేరి
బాధగా ఈ బ్రతుకు భారమై ఇటు చితుకు
ఇంతలో రావా ఇంకనూహించవా

౩. సాంప్రదాయపువర్ణ సంస్కృతి మధువర్ణ
పూర్ణ హృదయము నేల దీర్ఘమొనరింతువు
నా స్వామి రావా నన్ను పాలింపవా